## సంభంధమైన కట్టడపురాయి నెం: 152

# దేవుని కొరకు ఫలమును ఫలించుట

## (To Bring forth Fruit unto God)

రోమా 7:1-6, "సహోదరులారా, మనుషుడు బ్రతికినంత కాలమే ధర్మశాస్త్రము అతనిమీద ప్రభుత్వము చేయుచున్నదని మీకు తెలియదా? ధర్మ శాస్త్రము ఎరిగిన మీతో మాటలాడుచున్నాను. భర్తగల, భర్త బ్రతికియున్నంతవరకే ధర్మశాస్త్రము వలన అతనికి బద్ధురాలు గాని, భర్త చనిపోయిన యెడల భర్త విషయమైన ధర్తశాస్త్రము నుండి ఆమె విడుదల పొందును. కాబట్టి భర్త బ్రతికి యుండగా, ఆమె వేరొక పురుషుని చేరిన యెడల వ్యభిచారిణియన బడును గాని, భర్త చనిపోయిన ఎం యెడల ఆమె ధర్మశాస్త్రము నుండి విడుదల పొందెను గనుక వేరొక పురుషుని వివాహము చేసికొనినను వ్యభిచారిణి కాకపోవును. కావున నా సహొూదరులారా, మనము దేవుని కొరకు ఫలము ఫలించునట్లు, మృతులలో నుండి లేపబడిన క్రీస్తను వేరొకని చేరుటకై మీరును ఆయన శరీరము ద్వారా ధర్మశాస్త్రము విషయమై మృతులైతెరి. ఏలయనగా మనము శరీర సంభంధులమై యుండినప్పుదు, మరణార్థమైన ఫలము ఫలించుటకై, ధర్మ శాస్త్రము వలననైన పాపేఛ్చలు మన అవయవములలో కార్యసాధకములై యుండెను. ఇప్పుడైతే దేనిచేత నిర్బంధించబడి తిమో. దాని విషయమై చనిపోయిన వారమై, ధర్మశాస్త్రము నుండి విడుదల పొందితిరి గనుక మనము అక్షరానుసారమైన ప్రాచీన స్థితిగల వారము గాక ఆత్మాను సారమైన వీనస్థితిగలవారమై సేవచేయు చున్నాము."

దేవుని యొక్క ప్రవక్త దీనిగూర్చి ఏమిచెప్పాడో విందాము: ఎల్లప్పుడు, నీ జీవితములో అద్భుతములను చేయుటకు నీవు ఎంతశక్తిని కలిగియున్నావో అని తీర్పుచేయ రాదు, మరియు వాక్యములో నీవు ఎంత జ్ఞానమును కలిగి యున్నావో అని మనము చేయరాదు, కాని ఎల్లప్పుడు నీ కైనీవు తీర్పుతీర్చుకొనుము... ఇప్పుడు, ప్రస్తుతము నీవు జీవించుచున్న జీవితము, ఏరకమైన ఎ ఫలమును ఫలించుచున్నదో ఒక లెక్కను తీసుకొనుము, చూడండి? క్రీస్తుయొక్క జీవితమును ప్రతిభింభించుట (1)

నీవు ఒక దీనుడైన సేవకుడిగా యుండునట్లు, ఈ దినము యొక్క వెలుగు నీలో ప్రకాశింపనిమ్ము, మరియు అప్పుడు ఆత్మయొక్క ఫలము సదానీలో నిలిచి యుండనిమ్ము అలాటి జీవితమే సువార్తకు యోగ్యమైనది.

సువార్తకు యోగ్యమైన జీవితమును నీవు జీవించే ఒకే ఒక మార్గము, సువార్త దానికై అది, సువార్తలోని ప్రతిభాగము, నీలోనికి వచ్చి, దేవుని యొక్క వాగ్దానములను వెనుకకు ప్రకాశింపనిమ్ము, అవి సత్యమని ఋజువు కానిమ్ము. ఈ దినము యొక్క వాగ్దానములు సత్యమని ఋజువు చేయుచు నీలో జీవించనిమ్ము. సరిగ్గా యేసు యోహాను చెప్పియున్నట్లుగా, అది ఆలాగున జరుగనిమ్ము. యోహాను అది నిజము, కాని మనము ఆదినము యొక్క వర్తమానికులమై యున్నాము మరియు మనము తప్పక నీతి అంతయూ నెరవేర్చవలెను! (మత్తయి 3:13-17) మరియు మనము ఈ దినము యొక్క క్రైస్తవులమైయున్నట్లైతే, మనము యేసుక్రీస్తును ఎ మనజీవితములోనికి స్వీకరిద్దాము. ఆయన వాక్యమైయున్నాడు. దానిలో దేవిని నిరాకరించవద్దు. అది సత్యమని" చెప్పు దానిని నీ హృదయములో ఉంచుకొనుము, మరియు నీ మీదయున్న ఆత్మయొక్క ఫలమును గమనించుము, మరియు బైబిలు లో చేయబడిన ప్రతి వాగ్దానమును అది నెరవేర్చుతుంది. దేవుడు ఆయన వాక్యమును నెరవేర్చగోరుచున్నాడు. మరియు నీ హస్తములు, నా హస్తములు తప్ప, ఆయనకు ఏ హస్తములును లేవు, నీ నాలుక మరియు నా నాలుక తప్పు, ఆయనకు ఏ నాలుక లేదు. నేను ద్రాక్షావల్లిని మీరు కొమ్మలు", (యోహాను 15:1-7) కొమ్మలు ఫలమును ఫలిస్తాయి. దాక్షావల్లి కొమ్మకు బలమును ఇస్తుంది. ఆ జీవితమే యోగ్యమైనది. (2) ఈ దినమున ఆత్మయొక్క వలమేదనగా, ప్రేమ, సంతోషము, విశ్వాసము, దీర్ఘశాంతము, సాత్వికము, మంచితనము సహనము, అన్నీ సహజాతీతమైనవే... (గలతీ 5:22-23) (3)

"దుష్టుల ఆలోచన చొప్పున నడువక పాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక..... (కీర్తన 1 అధ్యా)

తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె యుండును (కీర్తనలు 1:3భ ఆది 1:11), అతడు తన ఫలమును ఫలించును. ఏఫలములు? దేని ఫలములు? అతనిఫలములు. ఏఫలములు, అతని సొంత ఫలములు, అది ఏఫలములు? బైబిలు

చూడండి? దాని దంతయూ ఇక్కడ యున్నది. ఫలము; ప్రేమ- అది బైబిలులో యున్నది; సంతోషము ఇక్కడ బైబిలులో వున్నది. శక్తి; పరిశుద్ధాత్మ ఇక్కడ యున్న కార్యములన్నీ దైవిక స్వస్థత; దేవుని యొక్క వాగ్దానములు, అవే ఫలములు. అది ఇక్కడ యున్నది. అతడు దీనిలో నాటబడినట్లైతే, ఇది సరియైన రకము నేలలో నాటబడి యున్నది (మత్తయి 13:23) విశ్వాసములో, విశ్వాసము ఏమి చేస్తుంది? విశ్వాసము దానిని పెంచుటకు ఆరంభిస్తుంది. ఆమెన్! ఆమెను పైకి కదిలించుటకు ఆరంభిస్తుంది. చూడండి? అది అంతే, దానిని పైకి లేపుతుంది. నిశ్చయముగా! అతడు నీటి కాలువలయోరను నాటబడిన వాడై ఆకు వాడక తనకాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును".

ఇప్పుడు, అది ఏరకమైన ఫలమును తెస్తుంది? యోహాను 14:12. యేసు అన్నాడు, నా యందు విశ్వాసముంచువాడు, నేను చేయు క్రియలు అతడును చేయును. ఎందుచేత? అదే వాక్యము అతనిలో యున్నది. ఆయన వాక్యమై యున్నాడు. అది నిజమేనా? "నాయందు మీరును నామాటలు మీ యందును నిలిచి యున్న యెడల మీకు ఏది ఇష్టమో అడుగుడి." (పరి. యోహాను 15:7)

నదులు. అది ఏమిటి? తొమ్మిది ఆత్మ సంభంధమైన వరములు (1 కొరింధీ 12:4-11). ఒకే నీటియొక్క నదులు, ఒకే ఆత్మ ఒకే నీరు, అయితే తొమ్మిది భిన్నమైన మూలముల నుండి వచ్చుచున్నవి. జీవజల నదులు, చూడండి, జీవనదులు... అతడు తన ఫలమును ఇచ్చును... (ఆత్మఫలము.... తన కాలమందు, అతని ఆకులు వాడవు; మరియు అతడు చేయున దంతయూ సఫలమగును" (కీర్తన 1:3). (4).

నిజమైన ద్రాక్షావల్లి మరియు అబద్దపు ద్రాక్షావల్లి రెండునూ ఒకే అభిషేకమును కలిగి యున్నవి. నీరు రెండిటిపై పడింది (మత్తయి 5:43-45) ఆశ్చర్యము లేదు, సాధ్యమైతే అది ఏర్పచ్చబడ్డ వారిని సహితము మోసగిస్తుందని ఆయన హెచ్చరించాడు (మత్తయి 24:24).

గమనించండి. వారు ఒకే విధముగా కనపడ్డారు; వారు ఒకే విధముగా అభిషేకించ బడ్డారు. కాని గమనించండి, "వారి ఫలములను బట్టి...." (మత్తయి

7:15-20). అది ఒక బత్తాయి పండు అని నీవు ఎలా తెలుసుకొంటావు? ఎందుకంటె అది ద్రాక్ష పండ్లు కాయుచున్నది. ఆ ద్రాక్షావల్లి సరియే, అది ఆ చెట్టులో జీవించుచున్నది; కాని అది ద్రాక్షాఫలమును ఫలించుచున్నది. అది మొదటి దానివలె లేదు. మరియు ఒక సంఘము, యేసుక్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఏక రీతిగా యున్నాడని చెప్పి, ఆయన శక్తిని నిరాకరించినట్లైతే.... యేసు క్రీస్తునందు. యొక్క విశ్వాసముంచే సంఘము, యేసుక్రీస్తు యొక్క కార్యము లను చేస్తుందిబీ అది యేసుక్రీస్తు జీవమును కలిగియుంటుంది. దానిలో జీవము క్రుమ్మరించబడు చున్నట్లైతే, ఏదీ లెక్కకాదు. అది ప్రతిసారి ద్రాక్షఫలములను ఫలిస్తుంది లేనిచే అది ఏదో వేరైనది. కాని ముందుగా నిర్ణయించబడిన జీవము వేరులలో యున్నట్లైతే, అది యేసుక్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడని ఫలిస్తుంది, వాక్యము వేరుల గుండా వస్తున్నట్లైతే, అది కాలము యొక్క ఆరంభములో ఆయనే వేరుయై యున్నాడు...

గమనించండి. అయితే వారు ఉత్పత్తి చేసేది ఏమిటో అదే నీకు భేధమును చెపుతుంది. "వారి ఫలములను బట్టి" యేసు అన్నడు, "మీరు వారిని తెలుసుకొంటారు." ముండ్లపొదలలో ద్రాక్ష పండ్లనైనను ద్రాక్షచెట్టులో ముండ్ల పొదలనైనను మనుషులు ఏరుకొంటారా? అది సాధ్యముకావచ్చు కాని ఆఫలము ఏమై యున్నదో, ఆఫలమేదానిని చెపుతుంది? వాక్యము, ఋతువు యొక్క ఫలము; అది ఏమై యున్నదో అదే, వారి ఉపదేశము వలన మీరు వారిని తెలుసుకొందురు. ఏ ఉపదేశము? ఋతువుల యొక్క భోధ, ఇదిఏ సమయము మానవుని సిద్ధాంతము, సంఘ శాఖా సిద్ధాంతము, లేక ఈ ఋతువునకు దేవుని యొక్క వాక్యమా, బిలాము, మోషేపై యున్న అదే ఆత్మతో అభిషేకించబడ్డాడు... భేధము ఏమిటి? మోషే, యొక్క ఉపదేశము పరిపూర్ణమైనది. బైబిలు 2వ పేతురు 2వ అధ్యాయములో చెప్పింది, అదేమనగా బిలాము యొక్క బోధద్వారా వారు స్వీకరించిన దానిని దేవుడు ఎన్నడూ క్షమించలేదు. క్షమించరాని పాపము (సంఖ్యా 25:1-5), వారిలో ఒక్కరూ రక్షణ పొందలేదు.

దేవుని యొక్క ఆశీర్వాదము క్రిందవారు బయటకు వచ్చినప్పటికి మరియు దేవుని యొక్క హస్తము బలమైన ప్రవక్త ద్వారా కదులుట చూసినప్పటికి, అది

ఖచ్చితముగా సత్యమని దేవుని ద్వారా ఋజువు చేయబడినప్పటికి, కారణమేమనగా మరొక ప్రవక్త, వ్యతిరేఖమైన ఉపదేశముతో లోనికి వచ్చి, మోషేతో వాధించాడు, మరియు మోషే తప్పు అని ప్రజలకు ఋజువు చేయుటకు ప్రయత్నించాడు.. (సంఖ్యా 16:1-35), మరియు దాతను, కోరహు మరియు వారిలో అనేక మంది అతనితో సమ్మతించి, జారత్యము చేయునట్లు ఇశ్రాయేలుకు నేర్పించారు, మరియు మనమందరము ఒక్కటేనని చెప్పుచూ సంస్థవైపు వెళ్ళునట్లు చేశారు. "మనము మెధడిష్టుల మైనా, బాప్టిష్టు వారమైనా, ప్రెస్బిటేరియన్ వారమైనా, లేక పెంతికొస్తు వారమైనా, మరి ఎవరిమైనప్పటికి మనమంతా ఒక్కటే" మనము అంతా ఒక్కటి కాదు. మీరు ప్రభువునకు పరిశుద్ధముగా వేరు చేయబడిన ప్రజలై యున్నారు. వాక్యమునకు మరియు దేవుని యొక్క ఆత్మకు ఈ దినము యొక్క ఆయన వాగ్దాన ఫలమును ఫలించుటకు మనము ప్రతిష్ఠించబడిన వారమై యున్నాము. మనము వారివారము కాదు.

ఇప్పుడు బిలాము యొక్క ఉపదేశము.. బిలాము యొక్క ప్రవచనము కాదు, అది సరియే; అది దేవుడై యున్నాడు. మీలో ఎంత మంది దానిని నమ్ముతారు? బిలాము యొక్క ప్రవచనము అక్షరాల సత్యము, ఏలయనగా ఇంకా మరి ఏమియు అతడు మాట్లాడలేదు. దేవుని యొక్క అభిషేకము ఇంకేమియు మాట్లాడదు. మరియు అది సత్యమై యున్నదని ఋజువు చేయుట (ద్వారా, దేవుడు దానిని నిర్ధారించి యున్నాడు. కాని అది బిలాము యొక్క ఉపదేశమై యున్నది. ఇప్పుడు, మత్తయి 24:24లో దానిని పోల్చిచూడండి. అభిషేకించబడిన వారు, కాని వారి ఉపదేశము తప్పయై యున్నది, త్రిత్వములు, ఆ విధమైన కార్యములన్నియు, తప్పు. క్రీస్తు విరోధివై యున్నవి. (5)

ఆది యేసు వచ్చినప్పుడై యుండెను; యేసు వచ్చిన దినమున అమనుషులు. ఆ దేవుని యొక్క వాక్యమును అక్షరము ద్వారానే ఎరిగియుండిరి. వారు అలాగు ఎరిగి యుండలేదా? నిశ్చయముగా, కాని పావురపు రెక్కలపైవారు దేవుని చూసినపుడు, ఆయన ఎవరై యుండెనో తెలుసు కొనుటలో వారు అజ్ఞానులై యుండిరి. (యోహాను 1:29-34) ఖచ్చితముగా ఆయన ఏమిచేస్తాడని చెప్పబడెనో, దానినే ఆయన చేసెను,

మరియు వాక్యము ఏమిచెప్పినదో సరిగ్గా ఆయన దానిని చేసినప్పుడు, "నేను నా తండ్రిక్రియలు చేయని యెడల నన్ను నమ్మకుడి" (యోహాను) 10:37-38) కాని సరిగ్గా వాక్యము ఆయన ఏమిచేస్తాడని చెప్పిందో, దానినే ఆయన చేశాడు. ఆ దినములలో ఆ మనుషులు శాస్త్రీయ మనుషులై యుండిరి, కాని శాస్త్రీయముగా బుద్ధి పూర్వకముగా పాపము చేయుటకు అజ్ఞానులై యుండిరి..

దురాశ వారిని గ్రుడ్డి వారిగా చేసింది, వారి యొక్క దిగంభరత్వమును చూపుటకు వారికి దేవుని వాక్యము అవసరమై యుండెను. ప్రకటన 3 అ॥లో అది చెప్పబడింది, "నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు, నీకు దృష్టి కలుగునట్లు నీ కన్నులకు కాటుకను నా యొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను. (ప్రకటన 3:18).

కాటుక దేవుని యొక్క వాక్యమైయున్నది. నీకన్నుల యొక్క స్వస్థత అది నీ సహజమైన లోక కార్యములనుండి, దేవుని యొక్క శక్తి ద్వారా, నిన్ను ఆయన సన్నిధిలోనికి రూపాంతరము చేస్తుంది. అలాగైతే నీవు చూడు. నీవంటావు "నేను ఒకప్పుడు తప్పిపోయాను, ఇప్పుడు నేను "కనుగొనబడ్డాను" ఒకప్పుడునేను గ్రుడ్డివాడను కాని ఇప్పుడు నేను చూస్తున్నాను". చూడండి? అది వేరుగా యుంటుంది

అదే ఈ దినమున సంఘమునకు కేకమైయున్నది. "నీకు దృష్టికలుగునట్లు నీ కన్నులకు కాటుకను నా యొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను". నిజముగా ఏదో అంతరంగములో కలిగిన ఎవ్వక్తి పైనయైనా పరిశుద్ధాత్మను రానివ్వండి... ఒక స్వస్థత లోపల నుండి వస్తుంది, అది నీలోయున్న ఆత్మ నుండి ఆ స్వస్థతను రానిమ్ము. అది నిజమైన ఆత్మ అభిషేకము, నిజమైన విత్తనమును అభిషేకించు చున్నది. అది ఒక దేవుని యొక్క కుమారుడు లేక దేవుని కుమార్తెను కనుటకంటె మరిఏమియు చేయదు (గలతీ. 4:6). అయితే నిజమైన ఆత్మ, ఒక గురుగు గింజపైకి రావచ్చును; వర్షము ఒక గురుగు గింజపై పడగలదు, మరియు గోధుమను బ్రతికించి నట్లుగానే, అది గురుగును కూడా బ్రతికిస్తుంది. - (మత్తయి 5:43-45). అయితే వారి ఫలముల వలన మీరు వారిని తెలుసుకొందురు". చూడండి? ఆయన వాక్యమును ఫలిస్తూ మనము దేవునియొక్క ఫలవృక్షమై యున్నాము. (6)

కొన్ని సంవత్సరముల క్రితము పెంతికొస్తువారిని చూడండి, వారు ఎలా దానిమీద వీణవాయించారో, "మేమే సంఘము, మేమే సంఘము," అని అన్నారు. సంఘము క్రీస్తుయొక్క శరీరమై యున్నది. అది దేవుని యొక్క రాజ్యములోనికి జన్మించిన, ఇతర వ్యక్తుల మధ్యలో, ఒక వ్యక్తియైయున్నది (1 కొరింధీ 12:13), అది లోపల నుండి బయటకు వస్తుంది. అది దానంతట అదే జీవిస్తుంది. నాభావము, నీవు గొర్రెను ఉన్నిని ఉత్పత్తి చేయమని లేక ఉన్నిని ఫలించమని నీవు అడుగవు. గొర్రె ఉన్నిని ఉత్పత్తి చేయవలసిన అవసరము లేదు. అతడంటాడు." ఇప్పుడు నా యజమాని ఈ సంవత్సరము కొంత ఉన్నిని కోరియున్నాడు. నేను తప్పక త్వరపడాలి". లేదు. అతడు చేయవలసిన ఒకే కార్యము ఒక గొర్రెగా నిలిచి యుండుటయే. అది నిజము. దానంతట అదే ఉన్నిని కలిగియుంటుంది....

ఫలములను ఉత్పత్తి చేయవలసినదిగా మనము అడుగబడలేదు; మనము తప్పక ఫలములను ఫలించవలసియున్నది. చూడండి? మనము తప్పక ఫలములను ఫలించవలెను. దేవుని యొక్క వాక్యముతో, నీవు ఒక ఫలవృక్షముగా యున్నంతవరకు, దేవుని యొక్క వాక్యము దానికై అది సత్యమని ఋజువు చేయబడింది. అక్కడ వాక్యము యున్నంతకాలము అది ఫలమును ఫలిస్తుంది.

యేసు అన్నాడు, "నా యందు మీరును మీ యందు నామాటలు నిలిచియున్న యెడల, "మీకు ఏది ఇష్టమో అడుగుడి, మీకు అది అనుగ్రహించబడును" (యోహాను 16:7) దానిని చూడండి? నీవు దానిని ఉత్పత్తి చేయవు. నీవు దానిపై వరకు నిన్ను నీవు తయారు చేసుకొనలేవు. అది నిజముగా అక్కడయున్నది. మరియు అది ముందుకు ఇంకా ముందుకు వెళుతుంది. ఇప్పుడు కొందరు మూఢభక్తి గలవారుగా మారు వరకు ఎంతో దూరము వెళతారు.

ఇప్పుడు, వారు అవతలవైపుకు వెళతారు. వారు పైకి క్రిందికి ఎగిరినందున లేక ఒక రకమైన ఉ ద్రేకము, అనుభూతిని పొందినందున, లేక భాషలతో మాట్లాడి యున్నందున లేక ఏదో ప్రవచనము సరియైనదిగా సంభవించి యున్నందున, లేక అలాటిది ఏదో, ఇక అది అంతేనని అనుకొంటారు: వారు దానిని పొందియున్నామని అను కొంటారు, కాని అది అదికాదు. యేసు అన్నాడు. "ఆ దినమున అనేకులు నా

యొద్దకు వచ్చి, ప్రభువా, నేను నీ నామములో ప్రవచింపలేదా? ఎన్నోకార్యములు నీ నామముచేసి, దయ్యములను వెళ్ళగొట్టలేదా? ఆయనంటాడు, మీరు ఎన్నడూ నాకు తెలియదు, వెళ్ళిపోండి" (మత్తయి 7:21-23). చూడండి?

స్నేహితులారా, అది అది కాదు. ఆ కారణమును బట్టియే భాషలు ఋజువు కాదు.... (తె||త||దారుడు) భాషలతో మాట్లాడుటను నేను నమ్ముతాను, అయితే అది మాత్రమే పరిశుద్ధాత్మకు ఋజువు అనితీసుకొనవద్దు. లేదండి. ఆత్మయొక్క ఫలమే ఋజువై యున్నది.

మీరు చూడండి, ఆకారణమును బట్టియే, "ఒక మనిషి భాషలతో మాట్లాడినట్లైతే, అతడు పరిశుద్ధాత్మను కలిగియున్నాడు." అని పెంతికొస్తు సోదరులు చెప్పే దానితో నేను విభేదిస్తాను, అతడు పరిశుద్ధాత్మను ఎంతో వేగముగా కలిగి యున్నాడనుటకు అది సూచనకాదు. దయ్యములు ఎంతో వేగముగా భాషలతో మాట్లాడుటను, మానవ పుర్రెలో నుండి వారు రక్తము త్రాగుటను, మరియు వారు దయ్యమును పిలుచుటను నేను విన్నాను.

ఇండియన్లు (అమెరికా దేశములోని ఇండియను జాతివారు, (తె||త||దారుడు) నడుము చుట్టూ పాములను చుట్టుకొని, అరిజోనాలో వర్షములో నాట్యమాడుచూ, వారి చేతులను పైకెత్తి పట్టుకొని, చుట్టూ పరుగు తీస్తారుబీ భూతవైద్యుడు, తన్నుతాను ఈ టెతో పాడుచుకొని, ఒక పెన్సిలు క్రింద పడవేస్తాడు. అది అన్యభాషలలో వ్రాస్తుంది, మరియు అతడు దానికి అను వాదమును ఇస్తాడు. కాబట్టి, చూడండి? కాబట్టి దానిని నాకు చెప్పవద్దు. వద్దు, దానికి నేను ఎంతో పాతవాడను.

ఆత్మయొక్క ఫలము ఏమనగా "ఋజువు"....యేసు అన్నాడు. "వారి ఫలములను బట్టి (భాషలను బట్టి, వారి ఉద్రేకములను బట్టికాదు, వారి ఫలములను బట్టి మీరు వారిని తెలుసు కొందురు." కాబట్టి అది ఆత్మయొక్క ఫలమై యున్నది (ఎఫెసీ 5:8-10).

దీనత్వముతో, మాధుర్యత, ప్రతిరోజు ఒకే విధముగా దేవుడు తన్నుతాను దీనత్వములో విప్పుకొనుచున్నాడు (2 తిమోతి 2:24-26) అది వాక్యముతో నిలబడి యుండే ఒక మనుషుని గూర్చి అది ఏదోయై యున్నది. అతడు ప్రతిసారి వాక్యము

చూసినప్పుడల్లా, "అమెన్" తో అతడు దానికి వత్తులు పెడతాడు. (2 కొరింధీ 1:20) ఇతరులు ఏమి చెప్పినప్పటికిని లెక్కకాదు....అతడు దానిని ఇంకనూ నమ్ముతాడు.. నీవు చూశావా? (7)

ఒక మనిషి తిరిగి జన్మిస్తేనే గాని (యోహాను 3:1-8), అతడు తిరిగి జన్మించినపుడు, దేవుని యొక్క జీవము అతనిలో నివశిస్తుంది. తరువాత ఆత్మయొక్క ఫలములు అతనిని వెంబడిస్తాయి. అదే ప్రేమ, సంతోషము, సమాధానము, ధీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, సాత్వికము, సహనము, అతడు క్రీస్తు యేసులో నూతన సృష్టిగా మారతాడు (2) కొరింధీ 5:17) అతడు దేవునిలో ఒక భాగమై యున్నాడు. ఒక దేవుని కుమారుడు. దేవుడు ఎంతమాత్రము ఎలా చనిపోడో, అతడును చనిపోడు. అతడు నిత్య జీవమును కలిగియున్నాడు. అమరమైన జీవము, అతడు చనిపోలేడు. యేసు అన్నాడు." నా మాటలు నమ్మి, నన్ను పంపిన వాని యందు విశ్వాసముంచువాడు నిత్యజీవముగలవాడు (వర్తమాన కాలము) మరియు అతడు తీర్పులోనికి రాక, మరణములోనుండి జీవములోనికి దాటి యున్నాడు (యోహాను 5:24). (8).

నీవు తిరిగి జన్మించినప్పుడు, దేవుడు నిన్ను ఋజువు చేయును. దేవుడు తన ప్రకృతినంతా ఋజువు చేయును. ఏమిటి? వారి ఫలముల ద్వారా, ఆ విధానములోనే ఆ విధముగానే ఆయన తన పరిచర్యను ఋజువు చేయును. అది నిజము. ప్రకృతిని ఆయన ఋజువు చేసినట్లుగానే, ఆయనసేవ కులందరినీ ఆయన ఋజువు చేయును. అది అరటిపండు చెట్టు అని నీవు ఎలా తెలుసుకొంటావు? ఆఫిల్ పండ్లు కాస్తున్నప్పుడు, అతడు ఒక క్రైస్తవుడని ఎలానీవు తెలుసు కొంటావు? క్రైస్తవ సూచనలు దానినుండి కలిగియుంటాయి; దానిలో నుండి క్రైస్తవ జీవము బయటకు వస్తుంది. అతడు ఒక ఉపదేశకుడని ఎలానీవు తెలుసుకొంటావు? వాక్యము అతని యొద్దనుండి వస్తుంది. అతడు ఒక ప్రవక్త అని ఎలా తెలుసుకొంటావు? వాక్యము అతని ద్వారా వస్తుంది. సత్యమని సాక్ష్యమును కలిగి యుంటుంది. అది దానికై అది ఋజువు చేయబడుతుంది. అది ఎలా అలాగు మారుతుంది? అది చనిపోయినపుడు ఒక్కటిగా మారుతుంది. (యోహాను 12:24-25) అది సత్యము. మనము చనిపోయి క్రీస్తు యేసులో నూతన సృష్టిగామారినపుడు (గలతీ 5:16-

17), అది మన పిలుపుతో తీసుకొంటుందిబీ మనము మన పిలుపుతో నిలిచి యుంటాము. మనము ఆయన యొక్క సేవకులుగా యున్నప్పుడు, ఆత్మయొక్క ఫలములు మనలను వెంబడిస్తాయి. అది నిజము, అది అరటిపండు చెట్టు అని నీవు ఎలాగు తెలుసుకొంటావు? అది అరటిపండ్లను కలిగియున్నది. అతడు ఒక క్రైస్తవుడని నీవు ఎలా తెలుసుకొంటావు? అతడు క్రీస్తువలె ప్రవర్తిస్తాడు; అతడు క్రీస్తువలెనడుస్తాడు; అతడు క్రీస్తువలె మాట్లాడతాడు; అతడు పాపమునకు పైగా, జయ జీవితముతో, అతడు క్రీస్తువలెజీవిస్తాడు. అతని స్తుతినంతా తండ్రికే ఇచ్చియున్నాడు (యోహాను 8:25,50-54) అది నిజము. అవిధముగానే నీవు దానిని తెలుసుకొంటావు. వారి ఫలములను బట్టి మీరు వారిని తెలుసుకొంటారు. (9)

ఆత్మయొక్క ఫలములు మాత్రమే తప్ప, బైబిలులో పరిశుద్ధాత్మకు ఋజువుగా అక్కడ ఏ ఒక్కటి విడిచిపెట్ట బడలేదు. ఆత్మయొక్క ఫలములు మాత్రమే. ఏ స్థలములోనైనా యేసు ఆలాగున చెప్పేడేమో కనుగొనండి. అవునండి. పరిశుద్ధాత్మ యొక్క ఋజువు ఏమనగా, నీ ఆత్మయొక్క ఫలమైయున్నది. యేసు ఆరీతిగా చెప్పాడు. "వారి ఫలములను బట్టి మీరు వారిని తెలుసుకొంటారు". మరియు ఆత్మ యొక్క ఫలము ఏమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, మంచితనము, సమాధానము, సాత్వికము, మరియు దయాళుత్వము, మరియు శత్రువు యొక్క ఫలము ఏమనగా, శత్రుత్వము, ద్వేషము, పగ, కలహము అలాటివిబీ అది శత్రువు యొక్క ఫలమైయున్నది. కాబట్టి దేవుని యొక్క వాక్యముతో నీవు ఎక్కడ నిలబడియున్నావో, నీవు జీవించు విధానము ద్వారా నీవు తీర్పు తీర్చవచ్చును. నీ పూర్ణహృదయము ఆయన పట్ల ప్రేమతో యున్నట్లైతే, నీవు ఆయనను ప్రేమిస్తావు. నీవు సాత్వికముగా యుంటావు, మరియు ఆయనతో ప్రతిరోజు జీవిస్తావు. నీకు తెలుసా, నీవు మరణములో నుండి జీవములోనికి దాటియున్నావు (1 యోహాను 3:14) అది ఆలాగు కానట్లైతే, నీవు మరొక రీతిగా యున్నావు. నీవు సరిగ్గా ఒక క్రైస్తవుడిగా నటించుచున్నావు. అది నిజము, అదేమనగా, శరీర సంభంధమైన అనుకరణలన్నియూ నిశ్చయముగా బహిర్గతము చేయబడతాయి; మనకు అది తెలుసు.

కాబట్టి రకమైన జీవితమును జీవించవద్దు; నీవు జీవించవలసిన పనిలేదు. పైన ఆకాశములన్నియూ మంచివాటితో మరియు యధార్ధమైన వాటితో యున్నప్పుడు, నీవు ఎందుకు ఒక ప్రత్యామ్నాయమును అంగీకరిస్తావు? నిశ్చయముగా, నన్ను దేవునిని తీసుకోనివ్వండి; అదే నాకు కావాలి, ఆమెన్ (10)

ఇప్పుడు, గమనించండి. మొదటిసారి వలె, ఆయన మొదటి సంఘమును ప్రారంభించినపుడు, ఆరోమాగొంగళి పురుగు దానిని తినివేసింది (వసరపురుగు, అలాంటివి, యోవేలు 1:4) విశ్వాసము ద్వారా నీతి మంతులుగా తీర్చబడుటతో ఆయన దానిని ప్రారంభించాడు. పరి యోహాను 17వ అ॥లో 17వ పచనము, యేసు అన్నాడు, "నీ సత్యము ద్వారా, తండ్రీ వారిని శుద్ధిచేయుము; నీ వాక్యమే సత్యము" రెండవ కార్యము తు ద్రీకరణము, సంఘమునకు రోమా 6:20-22).

నీతీకరణము, తరువాత శుద్ధీకరణము, వారు శుద్ధి చేయబడిన తరువాత వారు యెరుషలేములో కనిపెట్టవలెనని ఆయన వారికి చెప్పాడు (లూకా 24:49) వారుపై నుండి శక్తిని పొందువరకు, మరియు అక్కడ ఆయన ఆ వృక్షమునకు జన్మనిచ్చాడు. పరిశుద్ధాత్మ. పెంతెకొస్తు నీతీకరణము, శద్ధీకరణము, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము, మరియు అప్పుడు క్రీస్తు జీవించుటకు లోనికి వచ్చి, ఫలములను ఫలిస్తాడు. ఆమెన్. (11)

పరిసయ్యులు, సద్దూకయ్యులు గొప్ప మనుషులు, పరిశుద్ధులు, మంచి మనుషులు, చక్కని మనుషులు, దీనులు, యేసు కనపరచిన దానికంటే ఎంతో ఎక్కువ ఆత్మఫలము కలిగియుండిరి. అయితే ఆయన అధికారనియామక పత్రాలు ఏవి? వాక్యము ఆయనతో యుండెను. ఆ దినమునకు వాగ్దానము చేయబడిన వాక్యము ఆయన ద్వారా జీవించు చుండెను. ఆయన అన్నాడు. "మీలో ఎవరు నా మీద పాపమును రూపిస్తారు? నేను చెప్పినది ఏది సంభవించలేదని, మీలో ఎవరు చెప్పగలరు?" కారణము ఆయనప్రభువునకు ఒక వేరు చేయబడిన నాజీరై యున్నాడని. చూపించెను. ఆయన స్వయముగా శరీరములో ప్రభువైయుండెను. (12).

నీవు ఎన్నడైనా నీయాజకుడు అలాగున కనబడుట నీవు చూశావా? "ఇప్పుడు, ఆత్మయొక్క ఫలము ఎక్కడయున్నది?" చూడండి? భాషలు మాట్లాడుట ద్వారాకాదు,

అశ్మలో నాట్యము చేయుట ద్వారా కాదు, సంఘములో చేరుట ద్వారాకాదు, ఆత్మయొక్క ఫలము ద్వారాకాదు (క్రైస్తవసైన్సు వారు, దానిమీద మీలో ఎవరి కంటేయైనా, ఊపిరి ఆడకుండా దానిని చేయగలరు, చూడండి, మరియు యేసు క్రీస్తును దేవుడిగా నిరాకరిస్తారు), అదికాదు, కాని ఆదివాక్యము జీవించుటయై యున్నది. అది అక్కడే యున్నది. వారు చూసియుంటే, ఆయన మెస్సీయాయై యున్నాడు. ఆయన ప్రత్యక్షపర్చబడిన సజీవమైన దేవుని వాక్యమైయున్నాడు. మరియు "తనలో దేవుని యొక్క ఆత్మను కలిగిన ఒక మనిషి, లేక స్త్రీ తిన్నగా వాక్యము వారిలో నుండి బయటకు నివశిస్తుంది. అదే ముందుగా నిర్ణయించబడిన వారి యొక్క గుండె చప్పుడు. ఏలయనగా దేవుని యొక్క వాక్యము వారి యొద్దకు వస్తుంది, మరియు వారే ప్రజలకు వాక్యమైయున్నారు. మనుషులందరి చేత చదువబడే వాయబడిన పత్రికలై యున్నారు.

(2కొరింధీ 3:1-3) అది నిజమేనా? మూడవ ఈడ్పు ప్రారంభమై యున్నదా? (13) ఆత్మ యొక్క వలము అనగా ఏమిటి? వాగ్దానము చేయబడిన వాక్యము ప్రత్యక్షపర్చ బడుటయే. దానిని చూచుటకు వారు కొంచెము ఆగినట్లైతే, వారు కలిగియున్న వాటిని ఆయన కలిగియుండ లేదు. అదే ఆత్మయొక్క ఫలము, లేక మరి ఏదైనా. అయితే ఆదినమునకు వాగ్దానము చేయబడిన వాక్యము దానికై అది ప్రత్యక్ష పర్చబడుచుండెను, అది ఖచ్చితముగా ఆ ఘడియ యొక్క వెలుగై యున్నది (కీర్తన 119:105) అది అంతే..

ఎంత విద్యను కలిగియున్నప్పటికీ, ఏరకమైనా, నీవు ఎంత భాషలతో మాట్లాడినప్పటికి లెక్కకాదు, నీవు ఎంతదయగా, నెమ్మదిగా, సమస్తమై యున్నప్పటికి లెక్కకాదు, నీముందు ప్రత్యక్ష పర్చబడిన ఆ ఘడియయొక్క వాక్యమును నీవు అంగీకరించనంత వరకు (ఎఫెసీ. 1:13-14 నీవు అదే సంకటములో యున్నావు.

తండ్రీ, ఇప్పుడు, నా ప్రార్ధనయేమనగా, ఆగొప్పదినము వరకు వారిని కాపాడుము, అది రేపు కావచ్చు. అదేమనగా వారు నీ సన్నిధిలో నిలబడ వలసి యున్నది. వారు ఎన్నడైనా. ఏది చేసినప్పటికి లెక్కకాదు; వారు ఎంతో యాదార్థముగా యుండవచ్చు. వారు ఎంతో నమ్మకముగా యుండవచ్చు. వారు ఎంతో మర్యాధగా వస్త్రములు ధరింపవచ్చు. ఎంతో చక్కగా ప్రవర్తింపవచ్చు మరియు ప్రతిసంఘములో చేరి, వారు నశించిపోవచ్చు. మేము తెచ్చేది మా చేతులలో ఏదీలేదు. అక్కడ

ఏదైనను యోగ్యముగా యుండుటకు, మేము చేయకలిగేది అక్కడ ఏమియులేదు. మేము కేవలము నీ కృపయందు నమ్మికయుంచాము. మేము దానిని చేసినపుడు మాజీవితము మార్పు చెందినది మరియు క్రీస్తుయొక్క ఫలమును మేము ఫలిస్తాము. (15).

Reference:

(1) "Paul A Prisoner of Jesus Christ" (63-0717), pg. 8/

(2) "Is Your Life Worthy of the Gospel" (630630E), par. 271-272/

(3) "The Uncertain Sound" (60-1218), par. 39/

(4) "Wisdom Vs. Faith" (62-0401), pg. 47, 46/

(5) "Anointed Ones at the End-Time" (65-0725M), par. 57-59, 67-71

(6) "Power of Transformation" (651031M), par. 272-276/

(7) "God Hiding Himself In Simplicity" (63-0317M), pg. 38-39/

(8) "Stand Still" (570518), par. 417

(9)"You Must Be Born Again" (61-1231M), par. 187/

(10) Hebrews, Ch. 6, pt. 2" (57-0908E), par. 495-496/

(11) "Restoration of the Bride Tree" (62-0422), pg. 68/

(12) "God's Word Calls for a Total Separation" (64-0121), par. 66-67

(13) "Souls That Are In Prison Now" (63-11 10M), pg. 50-51/

(14) "Paradox" (64-0206B), par. 231-232/

(15)"Greater Than Solomon Is Here" (58-0625), p par. 56

Spiritual Building-Stone No. 147 (New 2016) from the Revealed Word of this hour, compiled by Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.

(Bro, Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) Mylavaram Krishna Dist, A.P.Pin-521 230.
Cell: 8919519207 email: dkattupalli@gmail.com